ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 06 అక్టోబరు, 2025 | పేజీలు :06

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్:** రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఎన్‌డీసీసీ బ్యాంకు అధ్యక్షులు రమేష్‌రెడ్డి ఆదిఆరం రూరల్ క్యాంపు కార్యాలయంలో పరామర్శించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి రథోత్సవం



### భక్తుల నృత్యాలు, కోలాటాలతో ఊరేగింపు

**ప్రజాపక్షం/కాసిపేట:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గాదేవి రథోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండపాలు, దేవాలయాలు భక్తి వాతావరణంలో కళకళలాడాయి. మందమర్రి యాపల్ పాత పోలీస్ స్టేషన్ పరిధిలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రతీరోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమపూజ, ధూప,దీప నైవేద్యాలు సమర్పించారు. దసరా రోజున షమీ పూజ నిర్వహించగా, కొంత మంది భక్తులు తొమ్మిది రోజుల దీక్షను పూర్తి చేశారు. శనివారం నాడు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఉంచి రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపులో పాల్గొని ఉత్సవాన్ని ఉత్సాహంగా మార్చారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన ఊరేగింపు రాత్రి ఒంటిగంట వరకు సాగి అనంతరం అమ్మవారిని గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలం జాన్కంపేట్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సొసైటీ సెక్రెటరి గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, డిసిఓ ల సూచనల మేరకు 17కంటే తక్కువ తేమ శాతం ఉండే విధంగా తూర్పార పెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 లు, అలాగే బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 లు మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సొసైటీ సిబ్బంది ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలి

**ప్రజాపక్షం/పిట్లం:** ప్రతీ భారతీయుడు దేశం కొరకు, ధర్మం కొరకు పనిచేయాలని బిచ్కుందకు చెందిన సోమయప్పస్వామి హితవు పలికారు. ఆదివారం పిట్లం మండలకేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు ఆయా ఉప మండలాల నుండి స్వయంసేవక్‌లు, హిందు బంధువులు పాల్గొన్నారు. గురువు భగవద్వజానికి ద్వజన ప్రణామ్ చేసి పుర వీదుల గుండా ఘోష్ వాయిద్యాలతో పథక్‌తో స్వయం సేవక్‌లు పథ సంచలన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన వక్త గుల్బర్గా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లింగమూర్తి మాట్లాడారు. ప్రపంచంలో నిస్వార్ధమైన సేవాభావన, జాతీయ వాద భావాలు కలిగిన సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. ప్రతీ హిందువు పంచ పరివర్తన స్వదేశి, పర్యావరణం, కుటుంబ ప్రభక్షధన్, సమరసత, పౌర విధులను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ బీబీపాటిల్ కార్యక్రమానికి హాజరుకాగా ఈ కార్యక్రమంలో నిజాంసాగర్, మహ్మద్‌నగర్, పిట్లం మండలాలకు చెందిన 400ల మంది స్వయంసేవక్‌లు, మహిళలు, హిందు బంధువులు, విభాగ్ సహ ధర్మ జాగరణ ప్రముఖ్ కోట రాజులు, జిల్లా ప్రచార ప రముఖ్ ఉడుగుల రాము, ఖండ కార్యవాహ రాజగిరి మహేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ పద్మ సంతోష్, భౌద్ధిక్ ప్రముఖ్ కుమ్మరి జితేంధర్, శారీరక్ ప్రముఖ్ కరుణాకర్, కృష్ణప్రసాద్, సాహిత్, అశోక్, ఆకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగ పూట దళిత మాదిగలను అవమానపరిచిన అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు తోట కిష్టయ్య, గాదం శ్రీనివాస్, తిత్తుల తిరుపతి,తోట రవి అనే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దళితులతో కలిసి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. దర్యాపూర్ గ్రామంలోని బతుకమ్మ దసరా పండగల ఉత్సవాలలో మాదిగ కులస్తులు ఆనవాయితీ ప్రకారం డప్పులతో గ్రామంలోని బతుకమ్మలను, జంబి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు కుల దురాహంకారంతో డప్పులతో వచ్చిన వారిని నీచమైన మాదిగ కులస్తులారా మిమ్ముల ఎవడు పిలిచాడురా..! నా ఇంటికి రాకుండా నువ్వు డప్పులు ఎలా కొట్టుకుంటూ ఊరు తిరుగుతావు రా అని ఇష్టం వచ్చిన రీతిలో తిడుతూ పౌరుష పదజాలంతో డప్పు కొట్టడానికి వచ్చిన వారిని కాకుండా, మహిళలను కూడా కించపరిచే విధంగా చెప్పరాని బూతులు తిడుతూ మాదిగలన అవమాన పరిచారని బూడిద గణేష్ అన్నారు. దసరా పండుగ రోజు మాజీ ఉపసర్పంచ్ ఆహ్వానం మేరకు ఆనవాయితీగా జమ్మి వేయడానికి డప్పులు పట్టుకొని వెళ్లగా మళ్లీ సదరు వ్యక్తులు వీరిని అడ్డుకొని గొడవ చేయడం జరిగింది.ఈ సమయంలోనే స్థానిక ఎస్సై కి సమాచారం తెలియగా అక్కడికి చేరుకొని గొడవను ఆపే ప్రయత్నం చేసినప్పటికీ కూడా సాక్షాత్తు ఎస్సైని కూడా లెక్కచేయకుండా ఇష్టమైన రీతిలో మాదిగ జాతిని కించపరుస్తూ ఇష్టమైన రీతిలో సదరు వ్యక్తులు కుల దురహంకారంతో తిట్టడం జరిగిందని అన్నారు. గతంలో కూడా దర్యాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గాదం స్రవంతి భర్త శ్రీనివాస్ మాదిగ కులస్తుడైన రాజశేఖర్ పై కుల దురాహంకారంతో దాడి చేయడం జరిగిందని అన్నారు.అదే అదునుగా చూసుకొని బతుకమ్మ, దసరా పండుగ



సందర్భంగా మాదిగ జాతిని అవమానపరిచిన కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని ఈ సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య తో పాటు దర్యాపూర్ మాదిగ కులస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**ప్రజాపక్షం/కోటగిరి:** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శతాబ్ది ఉత్సవాలను రాజు మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచపరివర్తన అనే అంశంపై మాట్లాడారు. కుటుంబ బోధ, సామాజికసమరత, పర్యావరణం, స్వదేశీ, పౌర కర్తవ్యం తదితర అంశాలపై రాజు మహారాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామ్‌నరేష్, స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్తైన దుర్గామాతల నిమజ్జనం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకేట్, వడ్యాట్, దోన్‌పాల్, శెట్పల్లి, ధర్మోరా, దొన్కల్, పాలెం, తిమ్మాపూర్ తదితర గ్రామాలలో ఆదివారం నాటికి దుర్గామాత విగ్రహాల నిమర్జనం పూర్తైయిందని స్థానిక ప్రజలు తెలిపారు. మోర్తాడ్ మండల కేంద్రంలోనైతే శనివారం రోజు రాత్రి మొదలైన దుర్గామాత శోభాయాత్రలు తెల్లవారు జాము వరకు శోభాయాత్రలు నడుస్తూనే ఉన్నాయి. ఆదివారం ఉదయం నాలుగు నుంచి ఐదు గంటల వరకు దుర్గామాతలను బాజా భజంత్రీలతో భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లి మోర్తాడ్ గ్రామంలోని అతిపెద్ద చెరువు అయిన ముసలమ్మ చెరువులో నిమర్జనం చేశారు.

## ఘనంగా ఊర పండుగ ముగింపు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఊర పండుగ ఆదివారంతో ముగిసింది. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్తులు నిర్వహించే. ఈ పండుగలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని మహాలక్ష్మి మందిరం నుంచి డప్పు, వాయిద్యాలతో, పోతరాజుల విన్యాసాలతో కూడిన భారీ ఉరేగింపు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు మొక్కలు చెల్లించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ భజనుల్ల గంగారాం, కోశాధికారి పాటు యాచారం గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద మాల మహానాడు నాయకులు సలాకుల రోహిత్ తేజ,మీనుగు రాజు తోపాటు తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలో మాల మహానాడు నాయకులు సలాకుల రోహిత్ తేజ, మీనుగు రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్పస్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకటస్వామి కేంద్రమంత్రిగా వివిధ పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వకారణమని, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా మలి




దశ ఉద్యమంలో సిడబ్ల్యుసి పదవికి రాజీనామా చేసిన మహోన్నతుడు కాకా అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు ఎన్ టి పి సి , సింగరేణి సంస్థల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.హైదరాబాద్ లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసి పేదలకు నివాస గృహాలు ఏర్పాటు చేసిన గొప్ప నాయకులు కాకా వెంకటస్వామి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళిత కులస్తులు పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడికి దక్కిన అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొల్లి సత్యనారాయణకు అరుదైన గౌరవం దక్కింది. జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా బొల్లి సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. ఆదివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి డిగ్రీ,పీజీ కళాశాలలో నిర్వహించిన గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేస్తూ విశిష్ట సేవలు అందించిన సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు




బొల్లి సత్యనారాయణ ను గురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఛైర్మన్,జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశం తో పాటు సంస్థ ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్ సంస్థ ప్రతినిధులకు బొల్లి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసుకున్న పంటలు చేతులకు వచ్చాయని కోతలకు రైతులకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొన్ని ప్రాంతాలో మొక్కజొన్న, సోయా రైతులు ఈ పంటలను అమ్ముకుందామన్న ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవటంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సుమారు 52 వేల ఎకరాల మొక్కజొన్న పంట వేశారని అకాల వర్షాలతో పంట నష్టపోయి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. వచ్చిన ఆ కాస్త పంటలు రైతులు అమ్ముకుందామంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవటంతో రైతులు వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థ, సహకార సంస్థల ద్వారాక్వింటాలుకు రూ.2400 కొనవల్సి ఉండగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని కారణంగా వ్యాపారస్తులు ఇదే అదునుగా భావించి తక్కువ ధరలకే కేవలం క్వింటాలుకు 1850 నుంచి 2000 లోపు మక్కలను కొంటూ రైతులను నిండా ముంచుతున్నారని భూమయ్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరలకు మొక్కజొన్న, సోయా పంటలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు వరి ధాన్యం కూడా కోతలు ప్రారంభమైనందున జిల్లాలో సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మీనమేషాలు లెక్కల పెట్టకూడదని వెంటనే కాంటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిలు, గోపాల్, శివకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా కాక జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమాజీ మంత్రి కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కాక వెంకటస్వామి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరీన్ సాయి,రాజబాబు, తోపాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఆదివారహా దేవాలయానికి వీల్ చైర్, గ్రైండర్ అందజేత

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆడప. లక్ష్మన్ కమాన్ పూర్ లోని ఆది వారాహ స్వామి దేవాలయానికి తన వంతుగా ఆదివారం విరాళం అందించారు. గుడికి రూ.10 వేల విలువ చేసే వీల్ చేయిర్ (వృద్ధులు వికలాంగులకు గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేయుటకు), మిక్సర్ గ్రాయిండర్ (అన్న దాన కార్యక్రమం చేయు వంట శాల కొరకు) అందచేశారు. ఈ కార్యక్రమంలో వేగోలపు మల్లగౌడ్ పాల్గొన్నారు. లక్ష్మన్ ను స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందించారు.

## గంజాయి సేవిస్తూ,అమ్మిన వ్యక్తులపై కేసు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గంజాయి సేవిస్తూ,అమ్మిన వ్యక్తులపై ఉదయం తొమ్మిది గంటలకు గ్రామశివారులో ఉన్న ఎల్లమ్మ కమాన్ వద్ద ఇద్దరు అనుమానస్పదంగా కనిపించారు.కారం శ్యాంకుమార్,రేసుఅక్షయ్‌లు గుర్తించి పట్టుకుని పోలీసులు విచారించారు.హైదరాబాద్‌లో గంజాయి తక్కువ ధరకుకొనుగోలు చేసి ఎల్లారెడ్డిపేటలో ఎక్కువధరకు అమ్మడానికి వచ్చామని పోలీసుల విచారణలో వెల్లడైంది.వారివద్ద 160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని వారిపై కేసునమోదు చేసి జ్యూడిషియల్ కస్టడికి తరలించామని ఎస్సై రాహుల్‌రెడ్డి మీడియాతో వెల్లడించారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఆదివారం మధ్యాహ్నం సీపీ సపాయిచైతన్య కమ్మర్‌పల్లి పిఎస్‌ను తనిఖీ చేశారు. స్థానిక ఎన్నికలు సజావుగా జరగడానికి కావల్సిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ లోకేషన్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పోలింగ్ కేంద్రాలలో ఉండాల్సిన కనీస వసతులపై సమాచారమందించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ చుట్టుపక్కల బ్యారక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్స్‌కు ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్ల చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారన్నారు. భీమ్‌గల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కమ్మర్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది దసరా ఉత్సవం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఠాణాకలాన్‌లో దసరా ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్లారం లింగేశ్వర స్వామి పీఠాధిపతి పిట్ల కృష్ణ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిట్ల కృష్ణ స్వామి తన ప్రసంగాన్ని రామ స్తోత్రంతో ప్రారంభించి విజయదశమి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇదే రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించబడిందని గుర్తు చేశారు. నవరాత్రులు దేవి ప్రతిష్టను చాటి చెబుతాయని, విజయాన్ని సాధించిన రోజు విజయదశమి అని పేర్కొన్నారు. సనాతన ధర్మంలోని పాండవులు, రామాయణంలోని ఘట్టాలను ఉదహరిస్తూ, మన ధర్మాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ధర్మానికి, విజయానికి చిహ్నం కాషాయం అందుకే ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగురాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీలు మారుతున్నా.. మారని సిర్పూర్ 'టి' రూపు..!

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** జెండాలు, పార్టీలు మారుతున్నా సిర్పూర్ 'టి' నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి మాత్రం మారని విషయంగా ప్రజలు సహనాన్ని పరీక్షిస్తోంది. బస్సు స్టాప్‌లు, రోడ్ల దుస్థితి, తాగునీటి ఎద్దడి, పాఠశాలల్లో వసతులు, ఆసుపత్రులలో సదుపాయాల కొరత, రైల్వే స్టేషన్‌లో రైళ్లు ఆగకపోవడం వంటి సమస్యలు ఇప్పటికి ప్రజలను వేధిస్తున్నాయి. ప్రతీ ఎన్నికల్లో అభివృద్ధిపై నాయకులు హామీలు గుప్పిస్తున్నప్పటికి, పరిస్థితిలో మార్పు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో కాకుండా, రాజకీయ లాభాల కోసం తరచుగా పార్టీలు మారుస్తున్న నాయకులు పెరుగుతున్నాయి. ప్రజల సమస్యలను విస్మరించి, కేవలం అధికారం కోసం లెక్కల్లో మునిగిపోయిన నాయకులకు ప్రజల మనోభావాలు ఎంతవరకు తెలుసు అనేది ప్రధాన ప్రశ్నగా మారింది.

## ఓటు వేసే తీరులో మార్పు అవసరం

ఈ దుస్థితికి నాయకుల వైఫల్యంతో పాటు ఓటర్ల తీరులో మార్పు రాకపోవడం కూడా ఒక కారణంగా సామాజిక పరిశీలకులు భావిస్తున్నారు. ఓటుకు రూ. 500, సరుకులు, మద్యం ఇవ్వడం లేదని ప్రమాణంగా మారుతున్న ప్రస్తుత వ్యవస్థలో ఓటు ఒక పరవిత్రమైన హక్కు అనే భావన మరుగున పడిపోతుండటంతో ప్రజలే తమ భవిష్యత్తును కొంతమేర నాశనం చేసుకుంటున్నారని అభిప్రాయపడుతున్నారు.

## బుద్ధి చెబుతారా.. ?

రాబోయే స్థానిక ఎన్నికలు ప్రజల చేతిలో ఉన్న శక్తిని చూపించడానికి సరైన సమయమని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీలు మారుతున్నా అభివృద్ధి మారలేదనే భావన పోవాలంటే, ఓటర్లు తమ ఓటును అమ్ముకునే మనస్తత్వాన్ని మార్చుకోవాలి. చక్కటి పాలన కోసం శ్రద్ధగా పరిశీలించి నిజమైన సేవా దృక్పథం కలిగిన నాయకులను ఎన్నుకున్నప్పుడే సిర్పూర్ టి రూపురేఖలు మారతాయని అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వికసిస్తుందని సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 1996 సంవత్సరంలో 8, 9, 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. 30 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులందరి మొఖాలు ఆనందంతో వెలిగిపోయాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ప్రస్థుతం తమ కుటుంబాల నేపథ్యం, తాము చేస్తున్న పనులు తదితర అంశాలను గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మ్యాడం విశ్వనాథం, చంద్రశేఖర్, నారాయణ, వేణుగోపాల్‌రావు, కాంతాబాయి, సుభాష్, దయానంద్, జూనియర్ అసిస్టెంట్ శివరాం, 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా గాజుల పండగ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర,కనకాపూర్ గ్రామంలో ఆదివారం మహిళా దోస్తుల గాజుల పండగ ట్రెండ్ గా మారింది.దోస్తులు గాజులు వేసుకుంటే బాగుంటారన్న సాంప్రదాయంతో ఏకీభవించి మహిళాలు గ్రాండ్ గా ఈ గాజుల పండుగ జరుపుకొంటున్న విషయం విదితమే ఆదివారం మండలంలోని కనాకపూర్ రాజుర గ్రామానికి చెందిన మహిళలు గాజుల పండగను కన్నుల పండువుల నిర్వహించుకోన్నారు.అందరు పసుపు కుంకుమ ,పూలు ధరించి సాంప్రదయ బద్దంగా ఒకరినొకరు వారి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ గాజులు వేసుకొన్నారుఅనంతరం వంటలు చేసుకొని భోజనాలు చేశారు.తదనంతరం కాలక్షేపనికి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కబాడీ,కోకో తదితరులు ఆటలను ఆడారు.అంత్యక్షరీ,పాటలు పాడుతూ ఆనందోత్సహల మధ్య గాజుల పండగను నిర్వహించుకొన్నారు.

**ప్రజాపక్షం/లక్ష్మణ చందా :** మండలంలోని పీచర గ్రామంలో ని ఎఫ్‌జెడ్ ఫామ్ హౌజ్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ వడ్యాల్ 199596 బ్యాచ్ వారందరూ కుటుంబ సమేతంగా ఆదివారం గాజుల పండుగ జరుపుకున్నారు.స్నేహితులందరూ ఒకరికొకరు గాజులు వేసుకునానరు.గోరింటాకు పెట్టుకుంటూ ఒకరికి ఒకరం కష్టసుఖాల్లో అండగా ఉండాలని అందరూ ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో సంతోషంగా జీవితాన్ని గడపాలని అక్కెడే వంటలు చేసుకుని భోజనాలు చేసి రోజంతా ఆనందంగా గడిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన ఫోటోగ్రాఫర్ల పిల్లలకు చదువు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా మిగులు నిధుల నుండి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున నలుగురు పిల్లలకు మొత్తం రూ. 20,000 విలువైన చెక్కులను ఆదివారం స్థానిక ఫోటో భవన్‌లో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుల వెంకట




స్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, మాజీ ఉపాధ్యాక్షుడు కామెర గణేష్, కార్యదర్శి బాణావత్ కృష్ణ, ప్రచార కార్యదర్శి రామస్వామి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కనకాపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని కనకాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు.గునుగు,్నగు,తంగేడు,బంతి రకరకాల పూలను సేకరించి మహిళలు,పిల్లలు,బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు.ముందుగా హనుమాన్ మందిరంకు వెళ్లి పూజలు చేశారు అలాగే దుర్గా మాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు.కోలాటాలు,బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలో బతుకమ్మ సంబురాలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.గునుగు,తంగేడుబంతి,చామంతి,పలు రకాల పూలను సేకరించి మహిళలు,పిల్లలు,బతుకమ్మలను అందంగా పేర్చి,బతుకమ్మను అందంగా తయారు చేశారు. ఆనంతరం పలు గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను పూజిస్తూ అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు.బతుకమ్మ పాటలతో కోలాటాలు వేస్తూ సమీపంలో గల సదర్మాట్ కెనాల్,ఉత్తర వాహిని గోదావరిలో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.బతుకమ్మ నివారణకు సంబంధించి తగు ఏర్పాట్లను ఖానాపూర్ మున్సిపాలిటీ,పలు గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేశారు.

# ఘనంగా కాకా జయంతి ఉత్సవాలు




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియా, నస్పూర్ పట్టణంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాక అభిమాని, వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా బిసి సేల్ సెక్రటరి బరపటి మారుతి ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీ ప్రాంగణంలో వివిధ యూనియన్ నాయకులు, కార్మికులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాంపూర్‌లోని సాయి అందుల దృష్టి పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్దా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాకా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్, ఇండ్ల కిరణ్, కుక్క తిరుపతి, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్, శంకర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్,కడెం మండలాల్లోని బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జిభూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు.ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబీకులను జాన్సన్ నాయక్ పరామర్శించారు.బాధిత కుటుంబాలు మనోధైర్యంతో ఉండాలని అన్నారు.అదే విధంగా కడెం మండలంలోని పాత మద్దిపడగ, ధర్మాజీపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన చందు కుటుంబీకులను పరామర్శించారు.వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# కంజర్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని కంజర్ గ్రామంలో ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల స్థాపన ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో స్థానిక పాఠశాలలో ఆదివారం రోజున వక్త బొద్దుల అశోక్ పాల్గొని ప్రసంగిస్తూ హిందువు ఐక్యతకు పంచ పరివర్తన ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని సంస్థ 1925 సంవత్సరంలో ప్రారంభమై దేశంలో,ప్రపంచంలో కూడా శాఖలను విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధారిత సంస్థతో ప్రపంచంలో అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు.సామాజిక సమరసత కుటు ంబ,జీవన విలువలు,స్వ ఆధారిత జీవనం,పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు,ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలని తెలిపారు.

# హిందువుల ఐక్యతను పంచ పరివర్తన్

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** హిందువుల ఐక్యతను పంచ పరివర్తనన్ కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ జిల్లా సహా శారీరక్ ప్రముఖ్ మోతె మహేందర్ అన్నారు.ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడ్ గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1925 లో పారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశ వ్యాప్తంగా శాఖలతో విభిన్న రంగాల్లో హిందుత్వ సంస్థలతో విస్తృతంగా పని చేస్తోందని పేర్కొన్నారు.శాఖల ఆధారంగా హిందువు ఐక్యతను పెంపొందిస్తూ,హిందువుల జీవన విధానం విశ్వశాంతికి ఆధారంగా సమన్వయంతో హిందుత్వంలో సనాతన విలువలు కలిగివున్నాయని అన్నారు.దేశ అభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తనకు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపి నాయకులు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో ఆదివారం దహెగాం మండల బీజేపి పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీ కండునా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బోర్లగుంట గ్రామ పంచాయతీ లోని నడీమ్ గూడెం గ్రామానికి చెందిన బీజేపి నాయకులు, కార్యకర్తలు కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ఎంపీపీ కంభగౌని సునోచన సంతోష్‌గౌడ్, దుండ్ర శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సదువుల సత్యాన్న సమక్షంలో బీజేపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్‌లు జయేందర్, పాపన్న, జరుపుల కృష్ణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల హృదయాలపై కాకా చెరగని ముద్ర

**సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్**




**ప్రజాపక్షం/ధర్మపురి:** అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసి దివంగత కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) పేద ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాకా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మహనేత వెంకటస్వామి చిత్రపటానికి మంత్రి అడ్లూరి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కాకా తన జీవితాన్ని కార్మికులు,నిరుపేద ల సంక్షేమానికి దారపోసారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి విరామాలు తీసుకోకుండా స్వంత నిధులతో అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్మాణం జరిపిన అరుదైన వ్యక్తి అని అన్నారు.హైదరాబాద్ లో గుడిసెలలో నివసిస్తున్న 70 వేల నిరుపేద కుటుంబాలకు గృహపట్టాలు మంజూరు చేయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్,పట్టణ అధ్యక్షుడు చీపిరి శెట్టి రాజేష్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్,ఏఎంసి చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ నర్సింహులు, పెగడపెల్లి ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడకస్తూరి శ్రీనివాస్,సుముఖ్, పోచయ్య, నరేందర్,ప్రభాకర్ రావు పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన యాదవ సంఘం సభ్యులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు ఆదివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు . యాదవ సంఘం ప్రతినిధులు యాదవ సమాజ అభివృద్ధి, పశుపోషకుల సంక్షేమం, సంఘం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. సంఘ సభ్యులు ఇచ్చిన వినతులను మంత్రి శ్రద్ధగా విని వాటికి అనుకూలంగా అనుమతులు తెలిపినట్లు సంఘ సభ్యులు తెలిపారు.మంత్రి లక్ష్మణ్ కు మార్ మాట్లాడుతూ యాదవ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటూ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని యాదవ సంఘ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షులు అంకం పర్వతాలు ,తాజా మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,తాజా మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేశ్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు సాన రవీందర్ ,బైరం రవీందర్ యాదవ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల సందడి



రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావహుల్లో ఉత్సాహం

ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నాయకులు

గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్న పార్టీలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పంచుల పదవి కాలం ముగిసింది. అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటిసి లు సైతం పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో అభివృద్ధి లేక బోసిపోయింది. సుమారు రెండు సంవత్సరాల కావస్తున్న తరుణంలో ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రకటన చేయడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొన్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 గ్రామపంచాయతీలు, 109 ఎంపీటీసీ, 12 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవైపు దసరా పండుగ మరొకవైపు ఎన్నికల పండుగ తో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నది. దీంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. రిజర్వేషన్లు రావడంతో ఆశావాహులు గ్రామాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. వివిధ రకాల శుభ అశుభ కార్యాలకు హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పర్యటించే పనిలో నాయకులు పడ్డారు. ఈసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నాయకులు ప్రజా ప్రజలతో మమేకమవుతు న్నారు. అట్లాగే పలు పార్టీల నాయకులు గ్రామాల్లో గెలుపు గుర్రాల కోసం అన్వేషణ కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు బరిలో దిగనున్నాయి. ఈ స్థానిక



సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లనుంది. అట్లాగే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు ప్రజల్లో ఎండగట్టి ఎక్కువ స్థానాల్లో సర్పంచులు ఎంపిటిసిల గెలవడానికి హస్త్రలుగా ఉపయోగించనున్నారు. సిపిఐ సిపిఎం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ ప్రజల పక్షాన మేమున్నామంటూ ప్రచారంలో పాల్గొననున్నాయి. మొత్తానికి ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో ఏ పార్టీని తిరస్కరిస్తారో ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

## వైద్యుడి మృతికి సంతాపం



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు కుమార్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆదివారం బైంసా మండలం గ్రామంలో బైంసా డివిజన్ గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. వారి మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్యంరెడ్డి,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం బైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్,తానూర్ మండల అధ్యక్షుడు రాజు,నాగభూషన్,ప్రసాద్,బైంసా మండల అధ్యక్షులు అర్జున్ పాటిల్,విజయ్‌కుమార్,బద్రి నారాయణ, సునీల్, సాయి, కపిల్ దగడే,బ్రహ్మాంగావ్ రవీందర్,ముధోల్ తానూర్ బైంసా మండలాల కు చెందిన ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## 11న ధర్మపురికి చాగంటి రాక

**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రానికి ఈనెల 11న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన వేత్త చాగంటి కోటేశ్వరరావు రానున్నట్లు పీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ తెలిపారు. ధర్మపురిలో ఆదివారం ఆ యన పాత్రికేయులతో మాట్లాడుతూ... వేద శాస్త్ర పండితులకు నిలయమైన ధార్మిక క్షేత్రం ధర్మపురి పట్టణాన్ని సందర్శించాల్సిందిగా రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాగంటిని స్వయంగా కలిసి ఆహ్వానం పలుకగా ఆయన సమ్మతించారని చెప్పారు. క్షేత్రంలోని శ్రీమఠం శ్రీ సచ్చిదానంద స్వామి యాగ స్థలంలో 11, 12 తేదీలలో చాగంటి కోటేశ్వరరావు భక్తులకు ప్రవచనాలను అందిస్తారని తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను మంత్రి లక్ష్మణ్‌కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయదానికి ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ఈవో శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్ తదితరులతో చర్చించామని దినేష్ తెలిపారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రజలు భారీగా తరలిరావాలని దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సంగ నర్సింహులు , జైన్ కిరణ్ సు ముఖ్, కస్తూరి శ్రీనివాస్, గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, పోచయ్య, రాందేని మొగిలి, వొజ్జల లక్ష్మన్, పోతరాజుల తిరుపతి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ లో ఉచిత సీటు సాధించిన ఎడపల్లి యువకునికి లయన్స్ క్లబ్ సన్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి నివాసి అయిన డా.బాలరాజ్ కుమారుడు భాను ప్రకాష్ ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు సంపాదించిన సందర్భంగా ఎడపల్లి లయన్స్ క్లబ్ తరఫున అతడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని భాను ప్రకాష్‌ను అభినందించారు. వైద్య విద్యలో ఉచిత సీటు దక్కించుకోవడం అనేది భాను ప్రకాష్ ఒక మంచి వైద్యుడిగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన విజయం యువతకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. భాను ప్రకాష్‌ను శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షురాలు పుష్పలత, సెక్రెటరి మెర్సీ, కోశాధికారి శంకర్నా, సూర్యనారాయణ, ప్రకాష్, గంగారెడ్డి, రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జనం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని ఎన్‌జీఎస్ కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం రాత్రి దుర్గామాతను ఊరేగింపు నిర్వహించారు. నర్సంపేట విశ్వబ్రాహ్మణ సేవా ఉత్స వ కమిటీ నిర్వహణ అధ్యక్షులు కొనిమిళ్ళ సుదర్శన చా రి, విగ్రహ దాత దేవుడు రాజేంద్ర చారి వసంత దంపతు లు, సిద్దోజు లక్ష్మణ చారి, గోగోజు వెంకటేశ్వర్లు, ప బ్బోజు సత్యనారాయణ, మొగులోజు కోటిలింగాచారి, జ గదీశ్వర చారి, బ్రహ్మచారి, దూపటి మల్లయ్య, దొడ్డ ర మేష్, గుంటి సంజీవ,రాగినరేష్‌తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సంఘ్ శతాబ్ది ఉత్సవాలు




ప్రజాపక్షం/సదాశివపేట:రాష్ట్రీయ స్వయం సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పద సంచలనం, శ్రీపాత పెరుమళ్ళ మందిరం నుండి మొదలుకొని మాణిక్ ప్రభు మందిర్ మీదుగా రామ మందిరం ముందు నుండి శాస్త్రీ రోడ్డు మీదుగా సుభాష్, రోడ్, గాంధీ చౌక్ మీదుగా బసవ సేవా సదన్ ఫంక్షన్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సుమారు 500 మంది సంఘ కార్యకర్తలు గణ వేషాలు ధరించి పురవీధుల గుండా పద సంచనలు చేస్తూ ముందుకు సాగుతుంటే ఒక పండగ వాతావరణ ఏర్పాడింది ఈ వంద సంవత్సరాల ఆర్ఎస్ ఎస్ ప్రస్థానంలో దేశంలో సంఘం చేసిన వివిధ రకాల సేవలను గురించి జిల్లా ప్రచార తన ఉపన్యాసంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార సర్దార్ జి ,ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్, జిల్లా అధ్యక్షుడు పవన్, కుమార్, గౌడ్, ఇతర స్వయం సేవకులు పాల్గొన్నారు.

## సంతోష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకల్లో హరీష్‌రావు

ప్రజాపక్షం/ గుమ్మడిదల : గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన యావన్న గారి సంతోష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు యావన్న గారి సంతోష్ రెడ్డిని శాలువాలతో సత్కరించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వర్తక సంఘ అధ్యక్షుడు ఆకుల సత్యానారాయణ పారిరెడ్డి గారి వెంకట్రాంరెడ్డి సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు చిమ్ముమముల నరేందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి, ఒంటి మామిడి శ్రీనివాస్ రాములు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయంలో భూపాలపల్లి సిఐ పూజలు



ప్రజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రం లోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు, శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, జూలపల్లి నాగరాజు లు సిఐని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందజేశారు.

## రసాయన శాస్త్రంలో చీమల పాటి వివి శశికళకు పిహెచ్‌డి



ప్రజాపక్షం/ పటాన్‌చెరు : గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని చీమల పాట పివి శశికళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. జిఎల్‌టీ 2 నిరోధకం అయిన కెనాగ్లిప్లోజిన్ ,యాంటీ ఆండ్రోజెన్ అయిన అభిరాటెరోన్ ఆసిటేట్ వాట సంబంధిత పదార్థాల సమర్థవంతమైన సంశ్లేషణపై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నా ప్రగఢ రత్నమాల విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శశికళ అధ్యయనంలో గ్లిప్లోజిన్ కెమిస్ట్రీ ,అభిరాటెరోన్ ముఖ్యాంశాలుగా తెలియజేశారు. మొదటి పద్ధతిలో 17 గ్లిప్లోజిన్ ఉత్పన్నాల కోసం సింథిటిక్ వ్యూహాల సమగ్ర సమీక్ష ఇందులో కనాగ్లిపోజిన్ సంశ్లేషణ కోసం ఇక వినూత్నమైన సమర్థవంతమైన పద్ధతి అభివృద్ధి ఔషధ ఆవిష్కరణలో ఆచరణాత్మిక పద్ధతులను మెరుగు పరుస్తుందని వివరించారు. ఇక అభిరాటెరోన్ ఆసిటేట్ ఆధ్యనంలో ఆధునాతన 2డి డి స్పెకల్ పద్ధతులను ఉపయోగించి ఎనమిది యూఎస్పీ జాబితాలో ఏపిఐ సంబందిత మలినాలను చెల్లుబాటయ్యే ప్రేమ్ వర్క్‌తో పాటు భారీ సంశ్లేషణకు పర్యావరణ అనుకూల ఖర్చు సమర్థవంతమైన నాణ్యత ఆధారిత (క్యూబిడి ) విధానం రూపొందించినట్లు తెలిపారు. ఈ పరిశోధనలు ఔషధ సంశ్లేషణలో స్థిరమైన ,ఖచ్చితమైన వినూత్న విధానాల యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తోందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి, ప్రొఫెసర్, డిఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ,ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ , గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు , సిబ్బంది, తదితరులు డాక్టర్, వీపి శశికళను అభినందించినట్లు ప్రకటనలో తెలిపారు.

## చిన్ననాటి స్నేహితురాలికి కవిత పరామర్శ

### అండగా ఉంటానని హామీ..



ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:అధైర్య పడొద్దు కష్ట సమయంలో అండగా ఉంటానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన చిన్న నాటి స్నేహితురాలు వెంకటలక్ష్మి కి హామీ ఇచ్చారు.ఇటీవల వెంకటలక్ష్మీ భర్త మల్లారెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న కవిత ఓదార్చి ధైర్యం ఇవ్వడం కోసం ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామానికి వచ్చి స్నేహితురాలిని పరామర్శించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 20 రోజుల వ్యవధిలోనే గ్రామానికి రావలసి వచ్చిందని బతుకమ్మ ఆడటానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా పెద్ద ఎత్తున బతుకమ్మతో ఘనస్వాగతం పలికారని అన్నారు.ఆ రోజు తన స్నేహితులతో కలిసి చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నట్లు తెలిపారు.ఆడబిడ్డ భర్తను కోల్పోవడానికి మించిన కష్టం మరోటి లేదని వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

### స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటాలి

### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



ప్రజాపక్షం/ములుగు:ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండలాధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హాజరై స్థానిక సంస్థల ఎన్నికలపై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్ళడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్ళి ప్రజలను అప్రమత్తంగా చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసి మన నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రజల్లోకి కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోరిక సోమ నాయక్, సకినాల భవాని, అజ్మీర ధరమ్ సింగ్, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపిపి భూక్య మురళి, వేల్పూరి సత్యం, కవ్వంపల్లి బాబు, వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోరిక విజయ రామ్ నాయక్, భూక్య జంపన్న, గొర్రె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలి

### హోళియ దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి



ప్రజాపక్షం/నర్సాపూర్:త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని హోళియ దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, 59 ఎస్సీ కులాల వారికి ఉన్న 15 రిజర్వేషన్ ను 18 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ను అమలుపరచి ఏబిసి గ్రూపుల వారిగా సీట్లు కేటాయించాలని అన్నారు. అత్యంత వెనుకంజలో ఉన్న షెడ్యూల్డ్ కులాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

## దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలి



ప్రజాపక్షం/పాపన్నపేట:దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరు సంఘటితం కావాలని ఆర్ఎస్ఎస్ శారీరక, భౌతిక జిల్లా ప్రముఖులు బోల మనోజ్, తోట రవి అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు భాగంగా ఖండ కార్యవాహ ఆధ్వర్యంలో స్వయం సేవకులు పూర్తి గణవేశ ధరించి పాపన్నపేట లోని పురవీధ గుండా పదా సంచల్ ను నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. పాపన్నపేట మండలాల స్వయం సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ పద్ సంచలన్ యాత్ర



ప్రజాపక్షం/నిజాంపేట్:ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని మంజీరా స్కూల్ నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున పద్ సంచలన్ యాత్ర నిర్వహించడం జరిగింది. గ్రామంలోని పురవీధుల గూండా ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆముద వెంకటేశం, ఆర్టిసి ఎడిసి, వక్త మాననీయ డాక్టర్ ఇప్ప భానుచందర్, మెదక్ నగర సంచాల కొన్యాల సోమరాజు, రామాయంపేట కండ కార్యవాహ కొమ్ముట నరేందర్, రామాయంపేట కండ సహకార్యవాహ శనగపల్లి తిరుపతి, నిజాంపేట ఉప మండల ప్రముఖ్, శ్రీనివాస్, పంజా విజయ్ కుమార్, దుబాసి భాస్కర్, చిమ్మనమైన చంద్రశేఖర్, బండారి ప్రశాంత్, ఆకుల రమేష్, జిపి స్వామి, పప్పుల సిద్ధరాంరెడ్డి, ఆముద రాజు, పంజా బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గూడురు శ్రీగురుపీఠంలో కాకడ హారతి



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని గూడురు శ్రీగురుపీఠంలో ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీషిరిడి సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామం, అనంతరం సాయినాథుడికి అభిషేకం అష్టోత్తర అర్చనలను గురుపీఠం ప్రధాన అర్చనలను గురుపీఠం ప్రధాన అర్చకులు శక్తితివారి, ఆశీష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్టు మెంబర్లతో సహ దాతలు అందరి పేర్లతో గోత్ర నామాలతో సంకల్పపూజ నిర్వహించడం జరిగింది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయత గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మంగళహారతి సమర్పించడం జరిగింది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుందని సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8.30 గంటలకు షేజ్‌హారతి ఉంటుందని ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. ప్రతినిత్యం ఆధ్యాత్మిక సూక్తులు ప్రజలకు తెలియజేయాలనే ఒక సదుద్దేశ్యంతో భజన కీర్తనలు భక్తులు ఆలపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రంలో పెద్దపెల్లి ఎంపి వంశీకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెకట స్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అభిమానలుల చిర మహేష్, కొలుగూరి తిరుపతి,అయ్యప్ప, చిందెం భాస్కర్,గోల్కొండ మల్లయ్య,మహేందర్,శేఖర్ ,భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/కాటారం;**మండలంలోని దామరకుంట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి.ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన టీంలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా,మానసికంగా ఆహ్లాదాన్ని,ఉల్లాసాన్ని కల్గిస్తాయని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు, క్రీడాకారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**ప్రజాపక్షం/గణపురం:**గణపురము మండల కేంద్రం లోని పసునూటి శంకర్ కూతురి నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్తన్న వెంట గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని బుధరావుపేట రేషన్ డీలర్ ఎల్లంశెట్టి ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతన్ని బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ముద్దంగుల రవీందర్‌లు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌నాయక్ డాక్టర్‌తో మాట్లాడి ప్రసాద్‌కు మరింత మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఇద్దరు ప్రసాద్‌కు ధైర్యం చెప్పి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి అభ్యర్థులను గెలిపించండి

### సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**ప్రజాపక్షం/గూడూరు;**త్వరలో జరిగే స్థానిక ఎన్నికలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య కోరారు.ఆదివారం గూడూరు మండలం కేంద్రంలోని పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది,ఈసమావేశానికి అధ్యక్షతన గజ్జి లింగన్న ఆద్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య హాజరై మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ అవకాశవాద రాజికీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ అన్నారు.ప్రజలను ప్రలోభపెట్టి ఓట్లను దండుకోని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్లు నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందు వస్తున్నారని వాళ్లని ఎట్టి పరిస్థితులలో ప్రజలు నమ్మి మోసపోవద్దని వారు అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసి పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూములు సాధించి పెడితే ఆ భూములు గుంజుకోని ప్రతుకు లేకుండా చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.బిజేపి కాంగ్రెస్ స్థానిక సంస్థల ఓట్ల కోసం వస్తున్నారని ఎన్నికలో వారికి తగిన బుద్ధి చేప్పాలని వారు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు ఇడంపాక శ్రీశైలం కోట్టెం అచ్చన్న జోగ వీర స్వామి ఒర్రే వెంకన్న రజిత కోట్టెం వజ్జయ్య సమ్మయ్య రామనాథం నూకల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## దేశ ధర్మం కోసం సంప్రదాయం కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల;**దేశ ధర్మం కోసం సంప్రదాయాలను కాపాడుకోవాలని జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య అన్నారు.మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ చిట్యాల ఖండ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వయం సేవకులు పద సంచలనం రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య హాజరై మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని, దేశంలో ఐక్యత కోసం వ్యక్తి నిర్మాణం కోసం స్థాపించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే ఒక సేవ ఐకమత్యంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదన్నారు.మన దేశం ఇప్పుడు ప్రపంచంలోనే 4వ ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఖండ సంఘ చాలక్ కనుల లక్ష్మారెడ్డి, ఖండ కార్యవాహ కోడూరి రాజు,300 మంది స్వయం సేవకులు పాల్గొనరన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేసినేని మాధవ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, పరామర్శించారు.ఈ సందర్భంగా మాధవ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అన ంతరం దశదిన కర్మలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,పిఏసిఎస్ డైరెక్టర్ చీర్ల తిరుపతి రెడ్డి, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

**కాంగ్రెస్ సీనియర్ నాయకుని పరామర్శ**

కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కట్కం అశోక్ మాజీ సర్పంచ్ మాధవ రావు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా దశదిన కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాధవ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్,ప్రధానకార్యదర్శి ఐట తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ పల్లె రాజయ్య,మాజీ ఉప సర్పంచ్ మోతె సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మహేష్ యాదవ్



**ప్రజాపక్షం/చిట్యాల:**మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పంచిక మహేష్ యాదవ్ ను యాదవ హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచిక మహేష్ యాదవ్, యాదవ జాతి పటిష్టత కోసం పనిచేస్తాడని నమ్మకంతౌ అప్పగించడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నకైన మహేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి కోసం నీతి నిజాయితీ క్రమశిక్షణ, చిథశుద్ధితో పని చేస్తానని యాదవుల సామాజిక వర్గం సహకరించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ, రాష్ట్ర నాయకుల అందరికి, ఇతర జిల్లా మండల నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రం లోని గణేష్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రం లో ఎన్నుకోవడం జరిగింది. వర్తక సంఘం నూతన అధ్యక్షునిగా గుర్రపు తిరుపతి, గౌరవ అధ్యక్షుడు తాటిపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు క్యాతం రాజు, మైదం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వీణవంక శ్రీదేవి, కోశాధికారి చిలగాని నాగరాజు, ఆడిట్ సభ్యులుగా శృంగారపు రంగాచారి, సామల రమేష్, కార్యవర్గ సభ్యులు వల్లాల ప్రవీణ్, పట్టేం రాజు, కుమ్మరి నరేష్, ఉయ్యాల రమేష్, చిలుముల రాజేందర్, ముఖ్య సలహాదారులు కొక్కుల రాములు, పాంద్రల వీరస్వామి లను ఆ సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు గుర్రపు తిరుపతి మాట్లాడుతూ, తనకు బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**జీడిమెట్ల కుత్బుల్లాపూర్ చెందిన మల్గే శ్రీకాంత్ అనే వ్యక్తి 3 నెలల చిన్న వయస్సులో పోలియో బారిన పడడం వలన కాళ్లు, చేతులు పని చేయక మంచానికి పరిమితం అయ్యాడు. వీరిది నిరుపేద కుటుంబం, స్వంత ఇళ్లు కూడా లేదు. బాలుడి తల్లి కొన్ని ఇళ్లలో పనిచేస్తుంది. ప్రస్తుతం ఆ పని కూడా చేయలేకపోవడం, అతని తండ్రి కాలికి దెబ్బ తగలడం వలన అతన్ని చూసుకోవడానికి ప్రసుత్తం రాజీవ్ గృహకల్పలో రూ.2వేలు ఇచ్చి అద్దెకుంటున్నారు. ఇతనికి వచ్చే వికలాంగుల పెన్షన్ నుండి ఆ కిరాయి కడుతూ కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం ఇతని కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉంది. తినడానికి తిండి కూడా దొరకడం లేదు. కనీసం బియ్యం కొందామన్న డబ్బులు లేవు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకోగా ముప్పనపల్లి సహాయనిధి దాతల ద్వారా డబ్బులు సేకరించి ఆదివారం అతని ఇంటికి వెళ్ళి పరామర్శించి రూ.7వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు వల్లెపు దేవేందర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజెపి నేతల పరామర్శ

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను ఆదివారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో పరామర్శించారు. ఇటీవల గణపురం మండల కేంద్రానికి చెందిన దొంతు రమేష్, ధర్మరావు పేట గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి చెల్పూర్ గ్రామానికి చెందిన బిరెల్లి సమ్మక్క కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికీ ఆర్థిక సాయం తో పాటు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అరుణ మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరుప్పల గ్రామ సర్పంచ్ బరిలో పెద్ది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం చట్టపరమైన వివాదానికి దారి తీసింది. ఈ నెల 8న హైకోర్టు ఈ అంశంపై తీర్పు ఇవ్వనుంది. హైకోర్టు తీర్పు తర్వాత సుప్రీంకోర్టు విచారణకు దిశా నిర్దేశం అవుతుందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఒక వేళ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుంటే దేవరుప్పుల గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెద్దివర్గం కోరిక మేరకు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ బరిలో దిగుతారని ఆ వర్గం నాయకులు తెలిపారు. అదేవిధంగా పెద్దివర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా దేవరుప్పుల ఎంపీటీసీ బరిలో చిలుకూరు నర్సయ్య, తోటకూరి రమేష్ పోటీ పడుతున్నారు. ఇద్దరిలో ఒకరిని 9వ తేదీన ప్రకటిస్తామన పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు.